# జూన్ 1, 2013 నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యా సంబరాలు

పాఠశాల విద్యా శాఖ కమీషనర్ మరియు డైరెక్టర్ మరియు రాజీవ్ విద్యా మిషన్ రాష్ట్ర పథక సంచాలకులు వారి ఆదేశముల మేరకు జూన్ 1, 2013 నుండి వరుసగా 3 విడతలుగా విద్యా సంబరాలు కార్యక్రమము జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో నిర్వహించాలి.

అన్ని మండలములలో విద్యా సంబరాల నిర్వహణ గురించి మండల విద్యా శాఖాధికారులు మరియు మండల అభివృద్ధి అధికారుల ఆధ్వర్యములో మండల కమిటీ సమావేశములు మరియు ప్రధానోపాధ్యాయుల సమావేశములు నిర్వహించాలి.

కార్యక్రమములు:

**మొదటి విడత – జూన్ 1వ తేదీ నుండి 11 తేదీ వరకు** – 5 సంవత్సరములు వయస్సు నిండిన పిల్లలందరినీ 1వ తరగతిలో నమోదు చేయించడం, 6వ తరగతిలోను మరియు ఇతర తరగతులలో అడ్మిషన్లు చేపట్టడం, ఇంటింటి సందర్శన ద్వారా బడిబయటి పిల్లలను పాఠశాలలలో నమోదు చేయడం, పాఠశాల భవనాలకు సున్నము వేయించుట, పాఠశాల ప్రాంగణమును పరిశుభ్రముగా ఉంచడం, పాఠశాల ఆవాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం, గ్రామ పంచాయితీలలో విద్యాహక్కు చట్టంపై గ్రామ సభలు విడతల వారీగా నిర్వహించడం.

రెండవ విడత – జూన్ 12 వ తేదీ నుండి జూన్ 20 తేదీ వరకు

12.6.2013 – సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము

13.6.2013 – విద్యాహక్కు దినోత్సవం

14.6.2013 – తెలుగు భాషా వికాస దినోత్సవం

15.6.2013 – బాలికా దినోత్సవం

17.6.2013 – గుణాత్మక విద్య దినోత్సవం

18.6.2013 – ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ దినోత్సవం

19.6.2013 – మధ్యాహ్న భోజన పథకం దినోత్సవం

20.6.2013 – ప్రత్యేక అవసరాలు గల పిల్లల దినోత్సవం

పిల్లల నమోదు వివరాలను మరియు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ప్రతి రోజూ మండల విద్యా శాఖాధికారుల ద్వారా జిల్లా ప్రాజెక్టు కార్యాలయానికి నివేదించాలి. స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమములో వారిని భాగస్వామ్యులను చేయాలి. పాఠశాలలకు, విద్యార్థులకు అవసరమైన వస్తువులను సేకరించుట కొరకు, ఇతర అవసరాల గురించి దాతలను ప్రోత్సహించాలి.

మూడవ విడత – ప్రాంతీయ స్థాయిలో విద్యా సదస్సులు

ప్రాంతీయ విద్యా సదస్సుల నందు తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనాలి. ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల నూతన భవనాలు, శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించబడతాయి.

అన్ని ఆవాస ప్రాంతాలలో విద్యా సంబరాలను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, దాతలు మొదలైన వారితో విజయవంతం చేయాలి.

సం// ప్రాజెక్టు అధికారి
రాజీవ్ విద్యా మిషన్ (ఎస్.ఎస్.ఏ)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

సం// జిల్లా విద్యా శాఖాధికారి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా